క్లుప్తంగా

ప్రధాన పార్టీలకు పెరిగిన ఓటింగ్

స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం: స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు గత ఎన్నికలతో పోల్చితే ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. 2018 బీఆర్‌ఎస్‌కు 98,612 ఓట్లు రాగా ఈసారి 1,01,239 వచ్చాయి. కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో 62,822 రాగా ఇప్పుడు 93,209లు వచ్చాయి. బీజేపీకి గతంలో 2,370 రాగా ప్రస్తుతం 4,931 ఓట్లు వచ్చాయి.

అభ్యర్థులందరికీ మూడంకెలు

చిన్న పార్టీలకు పెరిగిన ఓట్ల శాతం

జనగామ: సాధారణ ఎన్నికల బరిలో జనగామ నియోజకవర్గం నుంచి ప్రధాన, ప్రతిపక్ష పార్టీలతో పాటు స్వతంత్రులు 19 మంది పోటీ చేశారు. గతంలో ఇండిపెండెంట్లుగా పోటీ చేసిన వారికి ఓట్ల శాతంలో రెండంకెలు దాటని పరిస్థితి. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు లక్షకు దగ్గర ఓటింగ్ రాగా, బీజేపీకి 10వేల లోపు ఓట్లు పోలు కాగా, సీపీఎంతో సహా జాతీయ, రిజిస్టర్ పార్టీలు, స్వతంత్రులకు మూడంకెల స్కోర్ దాటడం నియోజకవర్గంలో ఇదే ప్రథమం. అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్ పార్టీ నుంచి రోటీమేకర్ గుర్తుపై పోటీ చేసిన కల్లూరి క్రాంతికి 3వేల 043 ఓట్లు పోలయ్యాయి. ఈ గుర్తు కారును పోలి ఉండడంతో ఇంత పెద్ద మొత్తంలో ఓట్లు రావడంతో బీఆర్‌ఎస్ మెజార్టీలో కొంత తగ్గిందని చెప్పుకోవచ్చు. కెమెరా గుర్తుపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కట్టోజు శ్రీనివాస్‌కు 1,556, రోడ్ రోలర్ గుర్తుపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సాదం మదన్‌మోహన్‌కు 626 ఓట్లు పోలు కాగా.. ప్రధాన, ప్రతిపక్ష పార్టీల ఓట్లు, మెజార్టీపై కొంతమేర ప్రభావం చూపించాయి.

శ్రీకాంతాచారికి ఘన నివాళి



చిల్పూరు: తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని మండలంలోని వెంకటాద్రిపేటలో ఆదివారం నిర్వహించారు. సర్పంచ్ కందుల రఘుపతి ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు రవీంద్రాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకాంతాచారి చిత్ర పటానికి కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. జితేంద్రచారి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, బ్రహ్మాచారి, సమ్మయ్య, రమేష్, సురేష్, సాయిజితేంద్ర, సురేష్, ఉదయ్, శ్రావన్, సాంబరాజు, సాయి గణేష్, మహేస్, అనీల్ పాల్గొన్నారు.

కూనంనేని గెలుపుతో సీపీఐ సంబురాలు



రఘునాథపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం స్థానం నుంచి సీపీఐ అభ్యర్థి కూనంనని సాంబశివరావు గెలుపొందడం పట్ల ఆ పార్టీ నాయకులు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, పందుగ మల్లేష్, బాల్నె ఉదయ్, తూడి శ్రీనివాస్, తూడి రేణుబాబు, జనిగల అంజయ్య, సురుగు రమేష్, బిర్రు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో లేని ఎమ్మెల్యేగా చేశాం..



స్టేషన్‌ఘన్‌పూర్: అధికార పార్టీలో లేని ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని చేశామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం రాత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతగా పేరున్న కడియంను ఈ ఎన్నికల్లో ఓటమి అంచువరకు తీసుకెళ్లి ఓటమి భయం చూపించామని ఇది ప్రజల తీర్పు అన్నారు. రాష్ట్రంలో అధికారం మనది అందుకు తాను ఓటమి చెందినా బాధపడడనని స్థానిక సంస్థల్లో సత్తాచాటుదామన్నారు. ప్రభుత్వం మనది అందుకు ప్రజలతో ఉంటూ ప్రతీ సమస్యను పరిష్కరిస్తానన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ మారపాక రవి, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ దయాకర్, కట్ట మనోజ్ రెడ్డి, మంచాల ఎల్లయ్య, నాగరబోయిన శ్రీరాములు, చింత జ్యోత్స్న, కాసాని బొందయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



జఫర్‌గఢ్: సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



నర్మెట చౌరస్తాలో బాణసంచా కాల్చుతున్న నాయకులు



పాలకుర్తిలో..



నర్మెటలో..



పాలకుర్తిటౌన్: మల్లంపల్లిలో..

స్టేషన్‌ఘన్‌పూర్: పదేళ్ల బీఆర్‌ఎస్ పార్టీ అహంకారానికి తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించడంపై పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గాంధీ విగ్రహం వద్ద ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మేకల మల్లేషం, శ్రీకాంత్, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్, రహ్మతుల్లా, రఘు, గట్టు పద్మ, శ్రవణ్, మధు, శేఖర్, ఉపేందర్, రాజు, సమ్మయ్య పాల్గొన్నారు.

బాణసంచా కాల్చి, నృత్యాలు చేస్తూ..

నర్మెట: దశాబ్దకాలం అనంతరం ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు దిశగా పూర్తి ఆధిక్యం సంపాదించడంతో ఆదివారం మండలకేంద్రంలో ఆపార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి నృత్యాలు చేసి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కన్నెబోయిన రామకృష్ణ, తీగుళ్ల భూపతిరెడ్డి, ప్రజ్ఞాపురం శ్రీధర్, బండి అశోక్, ఎర్రబోయిన మహేందర్, చెవుల రాజు, ముక్కెర రాజేష్, శివరాత్రి మహేష్, బూస అంజయ్య, శంషొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బణసంచాలు పేల్చి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అన్నెబోయిన భిక్షపతి, సదయ్య గౌడ్, తాటికాయల రాజేందర్, నంచర్ల యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

యశస్విని రెడ్డి విజయంపై హర్షం

పాలకుర్తి/పాలకుర్తి టౌన్: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడివిజయంతో మండలం వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాకు వాహనాల్లో తరలివచ్చి బాణసంచా కాల్చి. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి నాయకుడు కమ్మగాని నాగయ్య పాల్గొన్నారు.

బాణసంచా పేల్చిన బీఆర్‌ఎస్ నాయకులు



బచ్చన్నపేట: సంబురాల్లో బీఆర్‌ఎస్ నాయకులు



నర్మెటలో..

నర్మెట: జనగామ నియోజక వర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుతో ఆపార్టీ శ్రేణులు మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట ఆదివారం బాణసంచా పేల్చి నినాదాలు చేస్తూ సంబురాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చింతకింది సురేష్, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బండి తిరుపతిరెడ్డి, బెడదం సుధాకర్, బండి రాము, నక్కల గట్టయ్య, కాతా పవన్ కల్యాణ్, రామస్వామి, ప్రెజ్ఞాపురం శ్రీను, సురేష్, నర్సింహులు, గట్టయ్య, కొండ బాలయ్య, యాదగిరి పాల్గొన్నారు.

బచ్చన్నపేట: జనగామ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొందడంతో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఆదివారం సంబురాలు చేసుకున్నారు. బాణాసంచా పేల్చి, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రతి ఇంటికి అందించిన సంక్షేమ పథకాలు మరిచిపోకుండా బీఆర్‌ఎస్ పార్టీని జనగామలో ఆదరించారని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై 16వేల పైచిలుకు మెజార్టీతో పల్లా గెలుపొందారని, ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవడానికి పాటుపడతారని తెలిపారు. నాయకులు కాలియా చిట్టిబాబు, పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, చెంద్రారెడ్డి, ఫిరోజ్, మహేందర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో సత్తా చాటిన కాంగ్రెస్



లక్ష్మీతండాలో సంబురాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు

- ఓడినా 1,028 ఓట్ల ఆధిక్యత



గబ్బెటలో.. కాంగ్రెస్ కార్యకర్తలు

రఘునాథపల్లి: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రఘునాథపల్లి మండలంలో కాంగ్రెస్ సత్తాచాటింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపొందినా, కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు మండలం నుంచి 1,028 ఓట్ల ఆధిక్యత లభించింది. అశ్వరావుపల్లి, గిద్దబండతండా, ఖిలాషాపూర్, జాఫర్‌గూడెం, మాధారం, దాసన్నగూడెం, ఇబ్రహీంపూర్, కోమళ్ల, రఘునాథపల్లి, శ్రీమన్నారాయణపురం, నిడిగొండ, భాంజీపేట, కంచనపల్లి, మల్లంపల్లి, రామన్నగూడెంలో హస్తం హవా కొనసాగింది. మిగతా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధిక్యత చాటింది. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రధాన పార్టీలకు గ్రామాల్లో బూత్‌ల వారిగా పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వరావుపల్లిలో కాంగ్రెస్‌కు 743, బీఆర్‌ఎస్‌కు 639, మేకలగట్టులో కాంగ్రెస్‌కు 375, బీఆర్‌ఎస్‌కు 480, గిద్దబండతండాలో కాంగ్రెస్‌కు 299, బీఆర్‌ఎస్‌కు 292, ఖిలాషాపూర్‌లో కాంగ్రెస్‌కు 1176, బీఆర్‌ఎస్‌కు 1145, మండలగూడెంలో కాంగ్రెస్‌కు 468. బీఆర్‌ఎస్‌కు 646, మంగళిబండతండాలో కాంగ్రెస్‌కు 433, బీఆర్‌ఎస్‌కు 581, జాఫర్‌గూడెంలో కాంగ్రెస్‌కు 803. బీఆర్‌ఎస్‌కు 601, మాధారంలో కాంగ్రెస్‌కు 373, బీఆర్‌ఎస్‌కు 371, దాసన్నగూడెంలో కాంగ్రెస్‌కు 280, బీఆర్‌ఎస్‌కు 152, ఫతేషాపూర్‌లో కాంగ్రెస్‌కు 562, బీఆర్‌ఎస్‌కు 602, ఇబ్రహీంపూర్‌లో కాంగ్రెంకు 630, బీఆర్‌ఎస్‌కు 552, వెల్దిలో కాంగ్రెస్‌కు 634, బీఆర్‌ఎస్‌కు 774, గోవర్ధనగిరిలో కాంగ్రెస్‌కు 754, బీఆర్‌ఎస్‌కు 936, కుర్చపల్లిలో కాంగ్రెస్‌కు 931, బీఆర్‌ఎస్‌కు 966, కోమళ్లలో కాంగ్రెస్‌కు 795, బీఆర్‌ఎస్‌కు 683, రఘునాథపల్లిలో కాంగ్రెస్‌కు 2001, బీఆర్‌ఎస్‌కు 1335, శ్రీమన్నారాయణపురంలో కాంగ్రెస్‌కు 616, బీఆర్‌ఎస్‌కు 405, ఎల్లారెడ్డిగూడెంలో కాంగ్రెస్‌కు 156, బీఆర్‌ఎస్‌కు 202, నిడిగొండలో కాంగ్రెస్‌కు 859, బీఆర్‌ఎస్‌కు 799, పడమటిగూడెంలో కాంగ్రెస్‌కు 100, బీఆర్‌ఎస్‌కు 193, కన్నాయిపల్లిలో , కాంగ్రెస్‌కు 217, బీఆర్‌ఎస్‌కు 289, భాంజీపేటలో కాంగ్రెస్‌కు 967, బీఆర్‌ఎస్‌కు 815, కంచనపల్లిలో కాంగ్రెస్‌కు 1930, బీఆర్‌ఎస్‌కు 1718. మల్లంపల్లిలో కాంగ్రెస్‌కు 377. బీఆర్‌ఎస్‌కు 259, గబ్బెటలో కాంగ్రెస్‌కు 592, బీఆర్‌ఎస్‌కు 648, కోడూర్‌లో కాంగ్రెస్‌కు 354, బీఆర్‌ఎస్‌కు 453, రామన్నగూడెంలో కాంగ్రెస్‌కు 271, బీఆర్‌ఎస్‌కు 162 చొప్పున ఓట్లను సాధించారు. కడియం గెలుపుతో పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. అదే విధంగా కాంగ్రెస్ అధికారంలోకి రానున్న నేపథ్యంలో పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.

కడియం గెలుపుతో హర్షం



జఫర్‌గఢ్: తిడుగులో సంబురాలు చేసుకుంటున్న నాయకులు



పల్లగుట్టలో బైక్ ర్యాలీ

జఫర్‌గఢ్/చిల్పూరు/స్టేషన్‌ఘన్‌పూర్ : కడియం శ్రీహరి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయా మండలాల్లోని గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆదివారం సంబురాలు చేసుకున్నారు. పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచాలు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కడియం శ్రీహరి నాయకత్వంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి, రంగు రమేష్, ఎంపీపీ సరితబాలరాజు, వైస్ ఎంపీపీ సరితనర్సింహ, సర్పంచ్‌లు లింగారెడ్డి, రాజ్‌కుమార్, కర్ణకంటి స్వప్న, లొడెం రజితరవీందర్, అరూరి ప్రణీత, తాళ్లపల్లి సమ్మయ్య, గజ్జెల దామోదర్, జనగాం యాదగిరి, అన్నం బ్రహ్మారెడ్డి, బానోత్ రాజేష్‌నాయక్, తీగల కర్ణాకర్‌రావు, ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరకు పెరిగిన ఓటింగ్

స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం: ప్రస్తుత 2023లో స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు ఓటింగ్ శాతం పెరిగింది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి మొదటిసారి పోటీ చేసిన ఇందిరకు 62,822 ఓట్లు వచ్చాయి. ప్రస్తుత ఎన్నికల్లో 93,209 వచ్చాయి. గత ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో 30,387 ఓట్లు పెరిగినప్పటికీ విజయం సాధించలేకపోయారు.

రెండుసార్లు పోటీ.. అపజయం

2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటిసారి పోటీ చేసిన ఇందిర బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ రాజయ్య చేతిలో 35,790 ఓట్లతో ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం రెండోసారి ఆమెకు అవకాశం ఇచ్చింది. గత ఎన్నికల్లో ఓటమి చెందిన సానుభూతి, ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళ, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేకత పెరిగి, కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం కనిపించింది. దాంతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ శ్రేణులు ఎంతో ఆశపడ్డారు. అయితే బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి రాజకీయ చతురత, అపారమైన రాజకీయ అనుభవం, గతంలో మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఆయనకు కలిసి వచ్చింది. ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కంటే మొదటి నుంచి కడియం ముందు వరుసలో ఉన్నారు. దాంతో మరోసారి నియోజకవర్గ ప్రజలు కడియం వైపే మొగ్గు చూపగా ఇందిరకు ఓటమి తప్పలేదు.

అవకాశాన్ని అందిపుచ్చుకోలేక పోయిన 'ఇందిర'

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఒకసారి ఓటమి పాలై రెండోసారి వచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అందిపుచ్చుకోలేకపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నప్పటికి బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మాత్రం తనదైన మార్క్ నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు ప్రభుత్వ వ్యతిరేకత, గతంలో ఓటమి పాలయ్యాననే సానుభూతి, స్థానిక మహిళా నాయకురాలు కావడం తనకు కలిసి వస్తుందనే ఆశతో ఉన్నప్పటికి ఫలితం దక్కలేదు. అంతేకాకుండా గతంలో ఓటమి పాలైనప్పటి నుంచి నియోజకవర్గానికి రాకపోవడం , కేవలం ఎన్నికల సమయంలోనే వచ్చి ప్రచారం చేయడంతో ప్రజలు ఆశీర్వదించలేకపోయార ని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కడియం శ్రీహరికి టికెట్ ప్రకటించినప్పుడే బలమైన నాయకుడు విజయం సాధిస్తారనే ఆశాభావంతో నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులంతా ఎంతో ఉత్సాహంగా పని చేశారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉన్నాన ని ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానంటూ తన ప్రచారంలో ప్రధాన అస్త్రంగా ఉపయోగించారు. అంతేకాకుండా ప్రతి రోజు ప్రతి గ్రామంలోని బూత్ కన్వీనర్లతో కాన్ఫరెన్స్ కాల్స్ మాట్లాడుతూ పరిస్థితిని తెలుసుకుంటూ తగిన సూచనలు చేశారు. ఎక్కడైతే తమకు బలహీనంగా ఉన్నామో అని తెలిసి రెండుసార్లు ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం, కుల సంఘాలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం, అంతేకాకుండా సీఎం కేసీఆర్ ప్రచారం కూడా కడియం శ్రీహరి విజయానికి కలిసి వచ్చింది.

రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు..

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం (21 రౌండ్ల లెక్కింపు)
పోలైన ఓట్లు: 2,14,508 (బీఆర్‌ఎస్ గెలుపు)

క్ర.సం	కాంగ్రెస్	బీఆర్‌ఎస్	బీజేపీ	మెజారిటీ
1.	3959	4915	198	956
2.	3846	4329	308	483
3.	3994	5065	332	1071
4.	4465	5280	364	825
5.	4287	5412	173	1125
6.	4358	5909	263	1551
7.	5056	5304	235	248
8.	5053	5701	300	64
9.	4968	5092	283	124
10.	4394	4390	207	04 (కాంగ్రెస్)
11.	3993	5688	267	1695
12.	4392	4959	215	567
13.	4909	4371	191	538 (కాంగ్రెస్)
14.	5349	4574	292	775 (కాగ్రెస్)
15.	3896	4516	200	620
16.	4506	4356	246	150 (కాంగ్రెస్)
17.	4519	4142	176	377 (కాంగ్రెస్)
18.	4566	4326	213	242 (కాంగ్రెస్)
19.	4097	4008	104	89 (కాంగ్రెస్)
20.	5383	4848	222	535 (కాంగ్రెస్)
21.	3219	4054	142	835

పాలకుర్తి నియోజకవర్గం (21 రౌండ్ల లెక్కింపు)
కాంగ్రెస్ గెలుపు

క్ర.సం	కాంగ్రెస్	బీఆర్‌ఎస్	బీజేపీ	మెజారిటీ
1.	5846	4648	92	1198
2.	4790	5242	130	452(బీఆర్‌ఎస్)
3.	5609	4302	87	1307
4.	6700	4170	157	2670
5.	5663	4847	128	816
6.	5458	3668	159	1790
7.	5719	3931	119	1788
8.	4246	2971	77	1275
9.	5544	3479	76	2065
10	5017	3407	143	1610
11.	6178	3824	106	2354
12.	7036	4224	168	2812
13.	6833	4034	156	2799
14.	6247	3041	103	3206
15.	5077	3162	144	1915
16.	6142	3023	100	3119
17.	6668	3419	119	3249
18.	5879	3744	374	2135
19.	6731	3213	0	3518
20.	5931	2736	0	3195
21.	6920	2782	58	4138

జనగామ నియోజకవర్గం (20 రౌండ్ల లెక్కింపు)
పోలైన ఓట్లు:2,01,940 బీఆర్‌ఎస్ గెలుపు

క్ర.సం.	బీఆర్‌ఎస్	కాంగ్రెస్	బీజేపీ	మెజారిటీ
1.	5578	4274	335	1304
2.	5791	4112	363	2989
3.	5293	4311	341	982
4.	4967	3907	291	1060
5.	6079	3770	296	2309
6.	4934	3634	252	1300
7.	5299	4561	212	738
8.	5123	3808	318	1315
9.	5262	4075	435	1187
10.	4851	3828	332	1023
11.	4229	3103	209	1126
12.	4854	4752	207	102
13.	5106	4725	344	383
14.	4170	3695	287	472
15.	4269	3979	269	290
16	4405	3842	321	1197
17.	4789	4453	576	1310
18.	4274	3960	818	1447
19.	4919	4615	796	1569
20.	4359	4794	509	435(కాంగ్రెస్)

స్టేషన్‌లో ఆనవాయితీ మారింది..

బీఆర్‌ఎస్ గెలుపు
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం

జనగామ/స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం / దేవరుప్పుల/ తొర్రూరు/జనగామ రూరల్/ బచ్చన్నపేట/తరిగొప్పుల: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇక్కడ అసెంబ్లీ స్థానం నుంచి ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే రాష్ట్రంలో అదే పార్టీ అధికారంలోనికి వస్తుందనే ఆనవాయితీ ఉంది. ఈసారి మాత్రం గత ఆనవాయితీ మారింది. 1957లో ఘన్‌పూర్ నియోజకవర్గం ఏర్పడగా అప్పటి నుంచి 1972 వరకు జనరల్‌గా ఉన్న నియోజకవర్గం 1978లో ఎస్సీ నియోజకవర్గంగా రిజర్వేషన్ అయ్యింది. అప్పటి నుంచి గత 2018 అసెంబ్లీ ఎన్నికల వరకు ఇదే ఆనవాయితీ కొనసాగింది. కాగా ప్రస్తుత ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి విజయం సాధించినప్పటికి రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రానుంది. సాధారణంగా ఘన్‌పూర్‌లో గెలిచిన పార్టీ అధికారం చేపడుతున్న ఆనవాయితీని ఈ దఫా ఓటర్లు తారుమారు చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

నాలుగోసారి విజయం సాధించిన కడియం

జనగామ/స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం/ దేవరుప్పుల/ తొర్రూరు/జనగామ రూరల్/ బచ్చన్నపేట/తరిగొప్పుల: అపార రాజకీయ అనుభవం ఉన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి నాలుగోసారి విజయం సాధించారు. మొదట 1994లో టీడీపీ నుంచి పోటీ చేసిన కడియం కాంగ్రెస్ అభ్యర్థి బోనగిరి ఆరోగ్యంపై 39,051 మెజారిటీతో గెలుపొందారు. 1999లో టీడీపీ నుంచి రెండోసారి పోటీ చేసి సమీప కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాజయ్యపై 4560 స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. పదేళ్ల వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసి ఘన్‌పూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 2004లో మూడోసారి టీడీపీ నుంచి పోటీ చేసి టీఆర్‌ఎస్ అభ్యర్థి గుండె విజయరామారావు చేతిలో 19,720 ఓట్లతో ఓడిపోయారు. 2008 ఉప ఎన్నికల్లో నాలుగోసారి టీడీపీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ తాటికొండ రాజయ్యపై 4118 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2009లో ఐదోసారి టీడీపీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాజయ్య చేతిలో 6,594 ఓట్లతో పరాభవం పొందారు. 2012 ఉప ఎన్నికలో ఆరోసారి టీడీపీ నుంచి పోటీ చేసి టీఆర్‌ఎస్ అభ్యర్థి రాజయ్య చేతిలో 32,638 తేడాతో ఓటమిపాలయ్యారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2023లో ఏడోసారి బీఆర్‌ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరపై 7779 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

గడ్డివాము దగ్ధం

రఘునాథపల్లి: మండలంలోని లక్ష్మీతండా శివారు రామచంద్రగూడెంలో ప్రయాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గూడెంనకు చెందిన ఒట్టెం వెంకటమల్లు ఖరీఫ్‌లో సాగు చేసిన నాలుగు ఎకరాల వరి పంటకు చెందిన పశుగ్రాసాన్ని ఇంటి సమీపంలో వాము పెట్టాడు. మధ్యాహ్న సమయంలో గడ్డి వాములో నుంచి మంటలు లేచాయి. మంటలు గడ్డి వాము చుట్టూ వ్యాప్తి చెందాయి. స్థానికులు గుర్తించి బిందెలతో నీళ్ల చల్లినా మంటలు అదుపులోకి రాలేదు. ఫైరింజన్‌కు సమాచారం అందించగా అది సంఘటనా స్థలికి వచ్చే సరికి గడ్డివాము పూర్తిగా కాలి బూడిదయింది. రూ. 30 వేల నష్టం వాటిల్లినట్లు, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

అత్త తలచింది.. కోడలు నిలిచింది



ఎమ్మెల్యేగా గెలిచిన యశస్వినిరెడ్డిని ముద్దాడుతున్న అత్త ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల: అసెంబ్లీ ఎన్నికల్లో అనుహ్యంగా పాలకుర్తి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన మామిడాల యశస్వినిరెడ్డి భారీ మెజారిటీతో గెలిచింది. తొలుత అభ్యర్థిగా ఝాన్సిరెడ్డిని నియమించే ప్రయత్నం చేయగా పౌరసత్వం విషయంలో అడ్డంకిగా మారి కోడలుకు అవకాశం కల్పించారు. మొదటి నుంచి వ్యూహాకర్తగా రాణించినా అత్త హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోడలు విజయంలో కీలక పాత్ర పోషించి గెలుపొందడంతో ఆనందోత్సహాన్ని పంచుకుంది.